క్లుప్తంగా

శివాలయంలో అబ్బయ్య చౌదరి ప్రత్యేక పూజలు

దెండులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోమవారం దెండులూరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ తాళ్లూరి నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ పీఎల్ శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శివాలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ పీఎల్ శ్రీనివాసరావు, దుర్గారావు, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, పార్టీ నాయకులు చలమోలు అశోక్‌గౌడ్‌ను సత్కరించారు.

వెంకటేశ్వరరావు మృతి తీరని లోటు



వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న అబ్బయ్యచౌదరి

పెదవేగి : మంచి వ్యక్తి అందరికీ సుపరిచితులైన వెంకటేశ్వరరావు లేని లోటు ఆయన కుటుంబానికే కాక సమాజానికి తీరని లోటని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మంతెన కిషోర్ తండ్రి మంతెన వెంకటేశ్వరరావు (కరణం) మరణించగా, ఆయన భౌతికకాయానికి కొఠారు అబ్బయ్య చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావు, రాణి దంపతులు వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి

ఉంగుటూరు: అసెంబ్లీకి చెందిన ఈవీఎం కమిషనింగ్ పూర్తి చేసినట్టు ఆర్వో ఖాజావలి మంగళవారం తెలిపారు. మూడురోజులుగా 256 ఈవీఎంల్లో బ్యాలెట్ పత్రాలను అమర్చినట్టు తెలిపారు. 214 పోలింగు కేంద్రాలకు 214 ఈవీఎంలు పంపిస్తామని మిగిలినవి రిజర్వుడులో ఉంచుతామన్నారు. 70 మంది ఉద్యోగులు ఈ ప్రక్రియలో పనిచేశారని అన్నారు. మంగళవారం నుంచి పార్లమెంటుకు చెందిన ఈవీఎంల కమిషనింగ్ ప్రారంభిస్తామని ఆర్వో తెలిపారు. హోమ్ ఓటింగు 223 మందికి 218 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మిగిలిని వారిలో ఒకరు చనిపోగా, మిగిలిన నలుగురికి ఈనెల 8న ఓటింగ్ అవకాశం కల్పిస్తామని ఆర్వో వివరించారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

ఏలూరు టౌన్: ముస్లిం మైనార్టీ వర్గాలపై ప్రేమాభిమానాలతో సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ముస్లింల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచే సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు వన్‌టౌన్ 9వ డివిజన్‌లోని జమాతుల్ ఖురేష్ మేక మాంసం వర్తక సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి నాని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముస్లింలకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందనీ, మరోసారి ముస్లిం మైనార్టీలకు మంచి జరగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఏలూరులో ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

వలంటీర్ వ్యవస్థలో పారదర్శక పాలన

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి పారదర్శక పాలన అందించారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. 15వ డివిజన్‌లో స్వచ్ఛందంగా రాజీనామా చేసిన 12 మంది వలంటీర్లు ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే నానిని కలిశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ వలంటీర్ల త్యాగం స్ఫూర్తిదాయమకని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏలూరు పర్యటనలో జనసేన నాయకులు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా చేస్తున్నట్లు చిత్రీకరించి వలంటీర్ల మనోభావాలని దెబ్బతీశారని, చంద్రబాబు ఏకంగా గోనెసంచులు మోసుకెళ్లే ఉద్యోగం అంటూ హేళన చేశారని గుర్తుచేశారు. ఇదే వ్యక్తులు నేడు వలంటీర్లకు జీతాలు పెంచుతామని హామీలు ఇస్తే ఎవరైనా నమ్ముతారా ? అంటూ నిలదీశారు. వలంటీర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా టీడీపీ కూటమి వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్పొరేటర్ తంగెళ్ల రాము, పార్టీ నాయకులు దెక్కత జయరామిరెడ్డి ఉన్నారు.

డిజిటల్ బోధన.. ప్రభుత్వ బడులకు నవశకం

- రెండేళ్లుగా 8వ తరగతి విద్యార్థులకు స్మార్ట్ ట్యాబ్‌ల పంపిణీ
- ప్రతి ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్ నిక్షిప్తం
- తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వీడియోలు
- ఉంగుటూరు నియోజకవర్గంలో 2,663 మందికి లబ్ధి



ట్యాబ్‌లతో ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీల్లో పాల్గొన్న జల్లికొమ్మర యూపీ స్కూల్ విద్యార్థులు (ఫైల్)



అన్నేవారిగుదేం యూపీ స్కూల్లో టాబ్‌లో చదువుకుంటున్న చిన్నారులు

నిడమర్రు: 2021లో మన బడి నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో విప్లవాత్మక మార్పునకు 2022-23 విద్యా సంవత్సరంలో శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ స్కూళ్లల్లో పాఠ్యాంశాల బోధనలో మరో కొత్త శకాన్ని ఆరంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేలా అత్యున్నత ప్రమాణాలతో కూడిన డిజిటల్ పాఠ్యాంశాలను అందించడానికి వీలుగా ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేసారు. 2022-23 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన తరుణంలో 8వ తరగతిలోకి వచ్చే విద్యార్థులందరికీ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 2022 డిసెంబర్ 21న ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేసింది. విద్యార్థులను 10వ తరగతిలో సీబీఎస్‌సీ సిలబస్‌లో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2023-24 సంవత్సరం లోనూ 8వ తరగతిలోకి వచ్చిన విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు.

రెండేళ్లుగా 2,663 మందికి

నియోజకవర్గంలో గడిచిన రెండేళ్లలో 8వ తరగతి చదువుతున్న హైస్కూల్, యూపీ స్కూళ్లలోని 2,663 మంది విద్యార్థులకు శామ్‌సంగ్ కంపెనీకి చెందిన కంప్యూటర్ స్మార్ట్ ట్యాబ్‌లను ఉచితంగా అందించారు. ఒక్కో ట్యాబ్ విలువ బైజూస్ కంటెంట్‌తో కలిపి రూ.18 వేలుగా అధికారులు చెపుతున్నారు. ట్యాబ్‌లతోపాటు జాతీయస్థాయిలో పేరెన్నిక గన్న బైజూస్ కంటెంట్‌ను నిక్షిప్తం చేసిన ట్యాబ్ లను విద్యార్థులకు అందించారు. దీనితోపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఈ -పాఠశాల డిజిటల్ వీడియోలు, స్విఫ్ట్ చార్ట్ వంటి పలు రకాల యాప్స్‌ను ఈ ట్యాబ్స్‌లో నిక్షిప్తం చేసారు. దీనితోపాటు ట్యాబ్ పౌచ్, స్క్రీన్ గార్డు, పెన్‌డ్రైవ్ ఎడాప్టర్, క్యూఆర్ కోడ్ అందజేశారు. మొత్తం రూ.4.77 కోట్లు ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే ప్రభుత్వం ఖర్చు చేసింది. విద్యార్థులకు విద్యాసంబంధ విషయాలు మినహా ఏ ఇతర వీడియోలు, యూట్యూబ్ వీడియోలు చూసేందుకు వీలు లేకుండా ట్యాబ్స్‌ను విద్యాశాఖ ఐటీ సెల్ నిఘాను ఏర్పాటు చేసారు. ట్యాబ్‌ల్లో సమస్యలు ఉంటే ఆయా గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా మరమ్మతులు చేయించేలా నెట్‌వర్క్ విద్యాశాఖ ఏర్పాటు చేసింది.

ఈ ఏడాది మరింత మెరుగ్గా

గతేడాది ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు 8.7 అంగుళాల తెర, 3జీబీ ర్యామ్, 64 జీబీఎస్డీ కార్డు గల ట్యాబ్‌లను అందించారు. వాటిలో అదే తరగతి పాఠ్యంశాలను అప్‌లోడ్ చేసారు. ఈ ఏడాది పంపిణీ చేసిన ట్యాబ్‌ల సామర్థ్యం 4జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్డీ కార్డు కెపాసిటీ పెంచడంతోపాటు అదనపు తరగతుల డిజిటల్ పాఠాలను సైతం అప్‌లోడ్ చేయడం విశేషం, వీటిలో 9,10 తరగదుల బైజూస్ ఈ-కంటెంట్‌ను సైతం అప్‌లోడ్ చేసారు. అంతే కాకుండా విద్యార్థులకొచ్చే సందేహాలను నివృతి చేసాలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పనిచేసే డేటా క్లియరెన్స్ యాప్, ఈ- ట్యూటర్‌ను కూడా అందుబాటులో ఉంచారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఇంటర్మీడియట్ పాఠాలను సైతం అప్‌లోడ్ చేసేందుకు స్పేస్ కూడా ఈ ట్యాబ్‌ల్లో ఉంది.

మండలం	రెండేళ్లలో ఇచ్చిన ట్యాబ్‌లు	ఖరీదు (రూ.కోట్లు)
ఉంగుటూరు	904	1.62
నిడమర్రు	522	0.93
భీమడోలు	669	1.20
గణపవరం	568	1.02
మొత్తం	2,663	4.77

ట్యాబుల్లో కంటెంట్‌తో ఆంగ్లంపై పట్టు



మాకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్స్ వినియోగించడం వల్ల దానిలోని వీడియోలు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉండటం వల్ల ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు అవకాశం పెరిగింది. ఈ ట్యాబ్‌ల్లో షిఫ్ట్ చార్ట్ యాప్ వల్ల క్విజ్‌ల్లో వచ్చే ప్రశ్నలు జాతీయస్థాయి పోటీ పరీక్ష ఎన్ఎమ్ఎమ్ఎస్‌కు సిద్ధమయ్యేందుకు చాలా ఉపయోగం.

– కవల రిషిత, జల్లికొమ్మర

పేద విద్యార్థుల పక్షపాతి సీఎం జగన్



ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం తీసుకురాని విప్లవాత్మక మార్పులు జగన్ సర్కారు తీసుకువచ్చింది. ఇంగ్లీష్ మీడియంలో బోధన, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక అందిస్తూ, చదువుల్లో మరింత మెరుగైన విద్య నేర్చుకోవాలని ట్యాబ్‌లు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. పేద విద్యార్థుల పక్షపాతిగా సీఎం జగన్ చరిత్రలో నిలుస్తారు.

– గోకా సూరిబాబు, తాపీ మేస్త్రి, బువ్వనపల్లి

భవిష్యత్తులో అత్యుత్తమ ఫలితాలు



ముఖ్యమంత్రిగా జగన్ గొప్ప భవిష్యత్తు దార్శనికుడు. అధికారం చేపట్టిన నాటి నుంచే ప్రభుత్వ బడుల్లోని చదువుల్లో నవశకానికి నాంది పడింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఆ మేరకు ప్రభుత్వ విద్యారంగంలో సాంకేతికీకరణ ప్రవేశపెట్టాలనే ఆలోచనతో ట్యాబ్‌లు పంపిణీ చేయడం గొప్ప విషయం. ఈ సాంకేతిక విప్లవంతో భవిష్యత్తులో అత్యుత్తమ ఫలితాలు అందుతాయి.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

నేడు రామశింగవరంలో అబ్బయ్యచౌదరి ప్రచారం

పెదవేగి : మండలంలోని రామశింగవరంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జానంపేట బాబు అన్నారు. పెదవేగి మండలం రామశింగవరంలో మంగళవారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు తెలిపారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బాబు విజ్ఞప్తి చేశారు.

నేడు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

పెదపాడు: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు కార్యాలయం బాధ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం 8.30గంటల నుంచి అప్పనవీడులో ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. పునుకొల్లు, తోటగూడెం, పెదపాడు, నాయుడుగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మహిళా పక్షపాతి వైఎస్ జగనన్న

పెదపాడు: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన మహోన్నత వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడులో ఆమె సోమవారం ఇంటింటికీ వెళ్లి బ్యాలెట్ నమూనాను చూపించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి జగనన్న ప్రాధాన్యనిచ్చారని జెడ్పీచైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, గ్రామ ఉపాధ్యక్షుడు చేపేని కృష్ణ, గోకా శంకరరావు, రెడ్డి సతీష్, బండి రమేష్, సంగాపు తిరుపతిరావు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుపై ఓటేయండి

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మండలంలోని వీరమ్మకుంటలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. స్థానిక సర్పంచ్ మరడాన చంటి, మాజీ సర్పంచ్ దాసరి పెదబాబు, ఎంపీటీసీ పూడి అప్పలస్వామి, గుణుపూరు మహేష్, పూడి అప్పలస్వామి దాసరి శ్రీను, రెడ్డి రంగారావు పాల్గొన్నారు.

పేదలకు మేలు చేశాం... మళ్లీ ఆదరించండి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఉత్సాహంగా సాగిన ఎమ్మెల్యే వాసుబాబు ప్రచారం



నిడమర్రు : క్రొవ్విడిలో వాసుబాబు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, నాయకులు



గణపవరం: ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



భీమడోలు: కురెళ్లగూడెంలో కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు



ఉంగుటూరు: నారాయణపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉంగుటూరు: ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నిడమర్రు: పేద వర్గాలకు మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి మీ ఓటుతో ఆదరించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం నిడమర్రు మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు. తొలుతగా ఎన్నికల ప్రచారాన్ని క్రొవ్విడి గ్రామం నుంచి ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. బాయిపాలెం, సిద్ధాపురం, చానమిల్లి గ్రామాల వరకూ ప్రచారం సాగింది. మరలా సాయంత్ర 4.30 గంటలకు గుణపర్రు గ్రామం నుంచి ప్రారంభించిన ప్రచారం మందలపర్రు, బువ్వనపల్లి, ఎనికేపల్లి మీదుగా రాత్రి 9 గంటల వరకూ అడవికొలను వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పేదలకు ఇంటి స్థలాల కోసం భూసేకరణ, పరిహారం నిమిత్తం ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.80.47 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దీనివల్ల 4,292 మంది లబ్ధిదారులకు న్యాయం జరిగిన విషయం ఓటర్లు గమనించాలన్నారు. ఈ ప్రచారంలో అడుగడుగునా మహిళలు పెద్ద ఎత్తున హాజరై వాసుబాబుకు, టీటీడీ బోర్డు సభ్యునికి గజమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు తదితరులున్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేసి ధర్మాన్ని గెలిపించండి

ఉంగుటూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబును గెలిపించాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఎంపీపీ అప్పారావుపేటలో ఎన్నికలప్రచారం నిర్వహించారు.ప్రచారంలో నాయకులు బళ్ల త్రిమూర్తులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే బీసీల అభ్యున్నతి

గణపవరం: టీడీపీతోపాటు అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూశాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే బీసీల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గంటా ప్రసాదరావు అన్నారు. సోమవారం రాత్రి గణపవరం వెలంపేటలో వారు వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల చినబాబు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన జగనన్నతో సాధ్యం

భీమడోలు: అవినీతి రహిత పరిపాలన అందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల కార్తీక్ అన్నారు. మండలంలోని పూళ్ల, గుండుగొలను, కురెళ్లగూడెంతో పాటు మండల వ్యాప్తంగా సోమవారం ఎన్నికల ప్రచారం చేసారు. ఈనెల 13న నిర్వహించనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. పూళ్లలో పుప్పాల కార్తీక్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీ ఆధ్వర్యంలో, గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో, కురెళ్లగూడెంలో ప్రచారాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచులు గుడివాడ నాగగౌతమి, ఏపూరి భానుదీపిక, దాయం సుజాత, పాము సునీత, ఎంపీటీసీ గొండు కృష్ణ చైతన్య, అంబటి దేవీ, గంటా శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్, యాసా వెంకటత్రామయ్య, నాయకులు కందులపాటి అయ్యప్ప, షేక్ జహీర్, డోకల మురళీ, పెద్దిరెడ్డి నారాయణమూర్తి, దాయం ప్రసాద్, సాయిల రఘు, పులఖండం మధు, బొల్లారపు పవన్, వాసు, అల్లు శ్రీను, పుప్పాల బుజ్జి, అల్లూరి వెంకటేశ్వరరావు, కురెళ్ల నారాయణస్వామి, నీలపాల గంగాధరరావు, తంబయ్య,ముత్యాల పాండు, జీవీ రాజు, దాసం మంగయ్య, నల్ల శ్రీను, మల్లేశ్వరరావు, వరలక్ష్మీ, సురేష్, రాజు, మర్రాపు బాబు, బొబ్బిలి శ్రీను పాల్గొ న్నారు.

వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజారిటీ ఇవ్వండి

ఉంగుటూరు: వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుబాబును, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని ఉంగుటూరు మండలంలోని పార్టీ నాయకులు ముక్తకంఠంతో కోరారు. సోమవారం నారాయణపురం, ఉంగుటూరులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉంగుటూరులో ఎమ్మెల్యే వాసుబాబు తోడల్లుడు సతీష్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, నాయకులు చెలికాని రాజబాబు, మాజీ సర్పంచి దొంతంశెట్టి సత్యనారాయణ, శ్రీరెడ్డి శ్రీనివాసరావు, బావన సూరిబాబు, వెలిగంటి వెంకటేశ్వరరావు, పిల్లా రామకృష్ణ, కాళ్ల అశ్విియ, దూసనపూడి లక్ష్మీనారాయణ, సయ్యద్ బాజి పాల్గొన్నారు. నారాయణపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఉపసర్పంచి మరడ సాంబశివరావు, మాజీ ఉప సర్పంచి అడపా శ్రీను, నాయకులు పైడి అరుణకుమార్, ఉండ్రాజవరపు గీతారాణి, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, ఆరవెల్లి మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొఠారు సోదరీమణుల ప్రచారం



దెండులూరులో ప్రచారం చేస్తున్న అబ్బయ్యచౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి ప్రచారం

దెండులూరు: వైఎస్సార్ సీపీ దెండులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయం చేకూర్చాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరిమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి కోరారు. సోమవారం రాత్రి దెందులూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, పార్టీ నాయకులు డీబీఆర్‌కే చౌదరి, కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, కొలుసు గణపతిరావు, తాళ్ళూరి నాగరాజు, సంపంగి పండు, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ విజయకుమార్, రంగారావు, తొత్తడి కృష్ణ, గోరిపర్తి శ్రీనివాసరావు, పీ.శ్యామలా, ఆనంద్ ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

పెదవేగి : సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని నడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి నాగేశ్వరరావు అన్నారు. పెదవేగి మండలం నడిపల్లిలో ఆయన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి పార్టీ సచివాలయ కన్వీనర్ ఉక్కుర్తి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గొట్టేటి స్టాలిన్, ఎస్సీ సెల్ నాయకులు మద్దాల గోపాలరావు, పింగుల యాకోబు, మద్దాల వాసుదేవరావు, ఎస్సీ సెల్ నాయకులు చల్లారి పోతురాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నేతలు



పిప్పరలో వైఎస్సార్‌సీపీలో చేరిన నేతలతో పుప్పాల చినబాబు, ఎంపిపీ రాము

గణపవరం: గణపవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన పలువురు టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గణపవరం మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల చినబాబు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న నాలుగురోజులు ఎంతో కీలకమని పార్టీ శ్రేణులంతా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన తానేటి మనోజ్, చిలి వివేక్, కేఅజయ్, సునీల్, అబ్రహం, దాసు, చోటు, సూర్యప్రకాష్ తదితరులను పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, మండల కన్వీనర్ దండు రాము, పార్టీ అధ్యక్షుడు ప్రతాప్‌రాజు, ఐఎస్ రాజు, ముత్యాల రాంబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం



తిమ్మారావుగూడెంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న అబ్బయ్యచౌదరి



గాలాయగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ లీలానవకాంతం, కామిరెడ్డి నాని

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్ కుమార్, ఆళ్ల నాని, కొఠారు అబ్బయ్యచౌదరిల విజయం కోరుతూ ఏలూరు రూరల్ గ్రామాలు, కాలనీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిమ్మారావుగూడెం, కోటేశ్వరదుర్గాపురం, మొండికోడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి ప్రచారం చేశారు. ఏలూరు నగరం 15 డివిజన్‌లో కార్పొరేటర్ తంగెళ్ల రాము ఆధ్వర్యంలో యువతీ, యువకులు క్రాంతికాలనీ, నెహ్రూకాలనీ, మహేశ్వరికాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ ఎన్నికల హామీ పత్రాలను ఓటర్లకు అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని అభ్యర్థించారు.

దెందులూరు మండలంలో..

దెందులూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు ఎన్నికలప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, సర్పంచ్ ఇంటేటి మధులత, గొరిపర్తి వరలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, గొల్ల కిరణ్, నాయకులు సోమేశ్వరరావు, పోలయ్య, నాగభూషణం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాలాయగూడెంలో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి, నాయకులు బోయపాటి గణేష్, మొటపర్తి గాంధీ, ఇరుకుల పాటి సాంబశివరావు, పెద్దిశెట్టి బసవయ్య, ఘంటా సుబ్బారావు, శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీధర్, రాజు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. సీతంపేటలో సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), నాయకులు వర్రె సత్తిబాబు, ఉదయభాస్కర్, వార్డు మెంబర్లు, గృహసారథులు ఎన్నికల ప్రచారం నిర్వహించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ముప్పవరంలో ఉపసర్పంచ్ ముకుందరావు, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవరప్పాడులో వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర కుమార్, సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ మాజీ చైర్మన్ మేకా సాంబశివరావు ప్రచారం నిర్వహించారు.పోతునూరు, దోసపాడులో సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు సున్నా ఆశీర్వాదం, ఎంపీటీసీ సున్నా నరేష్, సున్నా ఫణి, తలారి రామకృష్ణ, బుద్దా అర్జున, బీశెట్టి నూకరాజు, రమేష్, బత్రాజు సత్యనారాయణ, లింగాల రవి, వాసే డొమినిక్ ప్రచారం నిర్వహించారు. దోసపాడులో ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, ఎస్.సుధాకర్, మహేంద్ర, మారయ్య, సురేష్ ప్రచారం నిర్వహించారు. చల్లచింతలపూడిలో సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, నాయకులు రామకృష్ణ ప్రచారం నిర్వహించారు.